RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 273 శనివారం, అక్టోబర్ 24, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం పెంచాలి


- దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానం, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకుంటామని వెల్లడి
- హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించినట్లు ప్రకటన



హైదరాబాద్ :దక్షిణాది రాష్ట్రాల పోలీసు బలగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం లేకుండా పోలీసులు పర స్పరం సమన్వయంతో పనిచేసేలా పటిష్ఠ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచి ంచారు. హైదరాబాద్‌లోని 'ఇం టిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంట ర్' (ఐసీసీసీ)లో శుక్రవారం జరిగిన దక్షిణ ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఎస్‌ఆర్‌పీసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్ ప్రతినిధులు, కేంద్ర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత పోలీసు అధికారులపై ఉందని సీఎం పేర్కొన్నారు.

విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి

- వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయాలి



న్యూ ఢిల్లీ : విభజన శక్తులకు వ్యతిరేకంగా సమాజాన్ని ఏకం చేయాలని, ఆత్మనిర్భరత వైపు పౌరులను ప్రేరేపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో తలెత్తుతున్న రుగ్మతలు, కొత్త సవాళ్లను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దిల్లీలోని భారత మండపంలో అక్టోబర్ 23 నుంచి 25 వరకు జరగనున్న చిన్మయ అమృత్ మహోత్సవ్ గ్లోబల్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. చిన్మయ మిషన్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, అదొక ఆలోచనా విధానమని కొనియాడారు. భారత్ సంస్కృతికి జన్మస్థలమని, దేశ ఉనికికి పునాది అని ప్రధానమంత్రి అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కీలక ఆదేశాలు

- హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇండ్ల కోసం యుద్ధప్రాతిపదికన భూములు గుర్తించాలని ఆదేశం
- మూడు దశల్లో లక్ష ఫ్లాట్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం
- ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి సూచన
- లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసి పారదర్శకత పాటించాలని స్పష్టం



హైదరాబాద్: హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రతిపాదించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం యుద్ధప్రాతిపదికన భూములను గుర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హై దరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతో కలిసి 'క్యూర్' ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్యూర్ పరిధిలో మూడు దశల్లో మొత్తం లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొనసాగుతున్న మొదటి దశతో పాటు, రెండు, మూడవ దశలకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

జీరో నక్సల్ స్టేట్‌గా తెలంగాణ



హైదరాబాద్, అక్టోబరు 23 : నక్సల్స్ సమస్య 1980లో ఉండేదని.. ఇందుకోసం గ్రేహౌండ్స్ ఏర్పాటు చేశామని.. ఈ విభాగానికి దేశవ్యాప్తంగా ప్రాముఖ్యం ఉందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. నక్సల్స్ సమస్య తగ్గిపోయిన తర్వాత గతంలో హైదరాబాద్‌లో బ్లాస్టులు జరిగాయని.. అప్పుడు అక్టోపస్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇటీవల జీరో నక్సల్ స్టేట్‌గా తెలంగాణ ఏర్పాటైందని అన్నారు. రెండేళ్లలో 824 మంది లొంగిపోయారని.. 302 ఆయుధాలను అప్పగించారని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 36వ రైజింగ్ డే పరేడ్‌ను (శుక్రవారం) నిర్వహించారు. అమీన్‌పూర్‌లోని టీజీ ఎస్పీఎఫ్ సెక్యూరిటీ అకాడమీలో ఈ వేడుకలు జరిగాయి.

హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్



హైదరాబాద్: శుద్ధి చేసిన మురుగునీటిని (ట్రీటెడ్ వాటర్) నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాలు, రోడ్ల శుభ్రత వంటి పనులకు అందించేందుకు 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనికోసం నగర శివారులోని కోకాపేటలో ప్రత్యేకంగా ఒక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే, అత్యంత విలువైన తాగునీటిని ఇతర అవసరాలకు వాడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.ఈ ప్రణాళిక అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్‌రెడ్డి గురువారం కోకాపేటలో పర్యటించారు. అక్కడి నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను సందర్శించి, శుద్ధి చేసిన నీటి నాణ్యతను ఎలా పరీక్షిస్తున్నారు, ఏయే ప్రమాణాలు పాటిస్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ అభివృద్ధిలో ఎస్పీఎఫ్ పాత్ర కీలకం

కీలక సంస్థలకు ఎస్పీఎఫ్ ప్రత్యేక భద్రత కల్పించింది.. భద్రత వ్యవస్థ బలాన్ని ఆయుధాలతో కొలువలేం..



హైదరాబాద్, అక్టోబరు 23 : రాష్ట్ర అభివృద్ధిలో ఎస్పీఎఫ్ పాత్ర కీలక మని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానిం చారు. తెల ంగాణను సురక్షిత రాష్ట్రం గా తీర్చి దిద్దాలని సూచించారు. హై దరాబాద్‌లో తెలంగాణ స్పెషల్ ప్రొటె క్షన్ ఫోర్స్ 36వ రైజింగ్ డే పరేడ్‌ను (శుక్రవారం) నిర్వహించారు. అమీన్ పూర్‌లోని టీజీ ఎస్పీఎఫ్ సెక్యూరిటీ అకాడమీలో ఈ వేడుకలు జరిగాయి. ఈ పరేడ్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, టీజీఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా, హోం ప్రిన్సిపాల్ సెక్రటరీ శిఖా గోయల్ హాజరయ్యారు. 36వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. టీజీ ఎస్పీఎఫ్ సిబ్బంది క్రమశిక్షణ, సేవాస్ఫూర్తిని ప్రత్యక్షంగా చూస్తున్నానని, సంతోషంగా ఉందని తెలిపారు.'ప్రభుత్వం ప్రజల భద్రతపై బాధ్యతగా వ్యవహరిస్తోంది. 30 సంవత్సరాల విశిష్ట ప్రయాణంలో టీజీ ఎస్పీఎఫ్ పాత్ర వెలకట్టలేనిది. కీలక సంస్థలకు ప్రత్యేక భద్రతను ఎస్పీఎఫ్ కల్పించింది. సచివాలయం, శాసనసభ హైకోర్టు, నాగార్జునసాగర్, ప్రధాన దేవాలయాలు, ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల వద్ద, కేంద్ర ప్రభుత్వ కీలక సంస్థల్లో సెక్యూరిటీగా ఉంది. మీ నినాదం ప్రగతికి రక్షణ.. భద్రత ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి. ప్రతి అంశంలో మౌలిక అవసరం భద్రత, ప్రజల భద్రతే అభివృద్ధికి పునాది. జైపూర్, యాదాద్రి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో భద్రత ఎస్పీఎఫ్‌దే.. మీ కృషి మరువలేనిది. విద్యుత్ కేంద్రాలతో వెలుగులు వస్తాయి... వెలుగులు కాపాడే బాధ్యత ఎస్పీఎఫ్‌దే. 35 సంవత్సరాల్లో భద్రతలో చాలా మార్పులు వచ్చాయి' అని భట్టి విక్రమార్క తెలిపారు.

సరాక ఫ్యాక్టరీ ప్రమాదం.. కార్మికుల మృతికి ?

ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం



సంగారెడ్డి జిల్లా, అక్టోబరు 23 : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని సరాక పరిశ్రమలో గ్యాస్ లీకేజీ కారణంగా ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో సుదర్శన్, బాలాజీ అనే ఇద్దరు కార్మికులు ఊపిరాడక మృతి చెందారు. ఈ ప్రమాదంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీ శ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం తీవ్ర విషాదకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలిపా రు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిం చాలని, మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమల్లో ఇలాంటి ఘటను జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారుకార్మికుల ప్రాణాలతో చెలగాటం..నాడు సిగాచి.. నేడు సరాక పరిశ్రమలో ప్రమాదాలు జరిగాయని హరీశ్‌రావు వెల్లడించారు.

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య

రహస్య ఒప్పందం

- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనన్న మహేశ్ గౌడ్
- పార్లమెంట్‌లో ప్రతి బిల్లుకు బీఆర్ఎస్ మద్దతిచ్చిందని విమర్శ
- కాళేశ్వరంపై కిషన్ రెడ్డి సీబీఐ విచారణ హామీ ఏమైందన్న మహేశ్ గౌడ్



హైదరాబాద్: తెలంగాణలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ), భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఒక్కటేనని, వచ్చే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసే పోటీ చేస్తాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గురువారం నిజామాబాద్ అర్బన్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని మహేశ్ గౌడ్ విమర్శిం చారు. త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు బీఆర్ఎస్ ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించకపో వడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొ న్నారు. ముందుగా బీజేపీ తన అభ్యర్థులను ప్రకటించిన తర్వాత, బీఆర్ఎస్ కేవలం నామమాత్రంగా అభ్యర్థులను బరిలోకి దింపుతుందన్నారు.పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని, బీజేపీతో ఆ పార్టీకి ఉన్న సన్నిహిత సంబంధాలకు ఇదే నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరిపిస్తామని గతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన ప్రకటన ఏమైందని మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా నిలదీశారు.

దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పే

రోజులు వస్తున్నాయి

- దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి పాలన తాత్కాలికమేనని, త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని ధీమా
- కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి దేశంలో కీలకపాత్ర పోషిస్తుందని జోస్యం



హైదరాబాద్:
దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఆయన జాతీయ స్థాయిలో చక్రం తిప్పే సమయం ఆసన్నమైందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హడావిడి కొద్దిరోజులు మాత్రమేనని, ఆ తర్వాత మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు.

కూటమిలో సీట్ల సర్దు'పాటు'

- చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమైన పవన్‌కల్యాణ్, మాధవ్



అమరావతి: స్థానిక పోరులో సీట్ల లెక్కలు కూటమి నేతలకు అసలు పరీక్షగా మారాయి. ఆశావహుల , రెబల్స్‌బెడద,మిత్రపక్షాలడిమాండ్ల మధ్య సీట్లసర్దుబాటుపైచంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ కసరత్తు చేస్తున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో ఎవరికి ఎంత వాటా? స్థానిక బలాబలాల ప్రాతిపదికన పంపకాలుఎలాఉండబోతున్నాయి? అన్నది ఇప్పుడు కూటమి రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పవన్‌తో భేటీ తర్వాత చంద్రబాబు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తోనూ ప్రత్యేకంగా సమావేశమవడంతో సీట్ల సర్దుబాటుపై చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసిన వేళ, కూటమి పార్టీల మధ్య సమన్వయమే కీలకంగా మారింది.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా?

- కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులపై అణచివేత చర్యలు..
- 'న్యూస్ లైన్' శంకర్ అరెస్ట్ దారుణం...
- తెలంగాణ డైలీ న్యూస్ ఎడిటర్ సిహెచ్. క్రిష్ణ మండిపాటు

పరిగి, అక్టోబర్ 24 (తెలంగాణ డైలీ న్యూస్) :

ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, పాలనలో ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజల పక్షాన నిలుస్తున్న జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అణచివేత చర్యలకు పాల్పడుతోందని తోటి జర్నలిస్టుగా 'తెలంగాణ డైలీ న్యూస్' ఎడిటర్, రిపోర్టర్ సిహెచ్. క్రిష్ణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు పాల్పడుతున్న అక్రమాలను ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టులు చేస్తారా? అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ?ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ... ఇటీవల మెడికవర్ ఆసుపత్రిలో జరిగిన చిన్నారి మృతి ఘటనతో



పాటు, అక్కడ జరుగుతున్న అక్రమాలపై 'న్యూస్ లైన్' శంకర్ గౌడ్ వార్తలను వెలుగులోకి తెచ్చారని గుర్తుచేశారు. ఈ విషయంలో శంకర్‌కు కేవలం నోటీసులు ఇస్తామని చెప్పి, ఇంటి నుంచి అర్ధరాత్రి వేళ అక్రమంగా అదుపులోకి తీసుకోవడం పోలీసుల అనాగరిక చర్య అని విమర్శించారు. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లిన తర్వాతే ఆయనపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి, 14 రోజుల రిమాండ్‌కు తరలించడం దారుణమన్నారు.

– ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సింది పోయి దాడులా?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం, భౌతిక దాడులు చేయించడం, అర్ధరాత్రి అరెస్టులకు పాల్పడటం పరిపాటిగా మారిందని క్రిష్ణ ఆరోపించారు. ప్రభుత్వాలు ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా జర్నలిస్టులు ప్రజా గొంతుకగా నిలవడంలో వెనుకడుగు వేయరని స్పష్టం చేశారు. వెంటనే శంకర్‌పై మోపిన అక్రమ కేసులను ఎత్తివేసి, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

– "నా కొడుకు ఏ తప్పూ చేయలేదు.. శంకర్ గౌడ్ తల్లి ఆవేదన

మెడికవర్ ఆసుపత్రిలో చిన్న పాప చనిపోవడం నిజం. ఆ దారుణాన్ని సమాజానికి చూపించినందుకే నా కొడుకు శంకర్ గౌడ్‌ను ప్రభుత్వం అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు పంపింది. నా కొడుకు ఏ తప్పూ చేయలేదు. నా ఉసురు, నా కొడుకు ఉసురు ఖచ్చితంగా ఈ ప్రభుత్వానికి తగులుతుంది" అని శంకర్ గౌడ్ తల్లి ఆవేదన వ్యక్తం చేసినట్లు క్రిష్ణ వెల్లడించారు.

లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత.



దోమ, అక్టోబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :

వికారాబాద్ జిల్లా దోమ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన జంగం చెన్నయ్యకు ప్రభుత్వం నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని గ్రామ ప్రజాప్రతినిధులు శుక్రవారం పంపిణీ చేశారు. ?ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం స్పందించి మంజూరు చేసిన రూ. 38,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గ్రామ సర్పంచ్ బట్టోళ్ల సుగుణసుందరి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు. ?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లోనూ తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో కొండంత ఆసరాగా నిలుస్తుందని కొనియాడారు. పెద్ద పెద్ద ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు ఈ నిధి ఒక గొప్ప వరము లాంటిదని, నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ విజయ, పంచాయతీ కార్యదర్శి అరుణ, వార్డు సభ్యులు బిచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లెర్ల మల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణే బాలికలకు ఆయుధం

- దిర్సంపల్లి బడిలో కరాటే శిక్షణ!
- బాలికలకు రక్షణ కవచం..
- 'రాణి లక్ష్మీబాయి' కరాటే శిక్షణ!

దోమ, అక్టోబర్ 24 (తెలంగాణ డైలీ న్యూస్) :

సమాజంలో బాలికలు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను తిప్పికొట్టేందుకు, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ" కార్యక్రమం విద్యార్థినులకు శ్రీరామ రక్షగా మారుతోంది. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా దోమ మండలంలోని దిర్సంపల్లి పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థినులకు టైక్వాండో, కరాటే శిక్షణ తరగతులు జోరుగా కొనసాగుతున్నాయి. పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు అభ్యసిస్తున్న బాలికల కోసం ఈ ప్రత్యేక శిక్షణను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కింద విద్యార్థినులకు మూడు నెలల పాటు నిపుణులైన మాస్టర్ల ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేలా, ప్రాణాలను రక్షించుకునేలా పకడ్బందీగా ఈ ప్రణాళికను అమలు చేస్తున్నారు.ఈ కార్యక్రమం గురించి మండల విద్యాధికారి వెంకట్ మాట్లాడుతూ.. "సుశిక్షితులైన కరాటే మాస్టర్లను ఎంపిక చేసి, ఒక్కో మాస్టర్ కు 3 నుండి 4 పాఠశాలల బాధ్యత అప్పగించాం. రోజూ ఉదయం లేదా సాయంత్రం వేళల్లో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఒక ప్రత్యేక పీరియడ్ కేటాయించి కరాటే నేర్పిస్తున్నా ము అని తెలిపారు. దిర్సంపల్లి పాఠశాలలో కరాటే శిక్షణ బాధ్యతలను మాస్టర్ శేఖర్‌కు అప్పగించినట్లు ఆయన వెల్లడించారు.

– దారిలో రక్షణే ధ్యేయం...

చాలా మంది విద్యార్థినులు కాలిసడకనే పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నారు. దారిలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేదా ఆపద ఎదురైనా, వాటిని ధైర్యంగా ఎదుర్కొని తమ ప్రాణాలను తామే కాపాడుకునేలా మెళకువలు నేర్పిస్తున్నారు. పంచ్‌లు, కిక్‌లు మరియు ఆత్మరక్షణకు సంబంధించిన కీలకమైన టెక్నిక్స్ అన్నీ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సమక్షంలో క్రమం



తప్పకుండా నేర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ దిర్సంపల్లి ప్రధానోపాధ్యాయులు రూప్ సింగ్ కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

– మనోధైర్యం పెంపొందుతుంది: కరాటే మాస్టర్ శేఖర్

ఈ శిక్షణ శిబిరంపై కరాటే మాస్టర్ శేఖర్ మాట్లాడుతూ.. "ప్రభుత్వం 'రాణి లక్ష్మీబాయి' పేరుతో చేపట్టిన ఈ మూడు నెలల శిక్షణ ద్వారా బాలికల్లో అసాధారణమైన మనోధైర్యం వస్తుంది. ఆపద సమయంలో ఎలాంటి భయం లేకుండా ఎదుర్కొనేలా మెళకువలు నేర్పిస్తున్నాం. పాఠశాల నుంచి విద్యార్థినులు అత్యధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ముఖ్యంగా దిర్సంపల్లి బాలికలను మండల స్థాయి పోటీల్లో సైతం గెలిచేలా తీర్చిదిద్దుతాను. విద్యార్థినులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.

– తల్లిదండ్రుల హర్షం...

ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థినుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇలా ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తుండటం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "మా పిల్లల రక్షణపై ప్రభుత్వ చర్యల వల్ల మాలో ధైర్యం పెరిగింది. సర్కార్ బడిపై మాకు ఉన్న నమ్మకం మరింత బలపడింది" అంటూ వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యమైన విద్యతో పాటు ఆత్మరక్షణ కూడా.. విద్యాధికారి వెంకట్

మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల్లో కేజీబీవీ (కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం) లలో సుశిక్షితులైన మాస్టర్ల ద్వారా ఈ కరాటే శిక్షణను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వెంకట్ పునరుద్ఘాటించారు. ప్రతిరోజూ శిక్షణలో పాల్గొంటున్న విద్యార్థినులు ఎంతో ఉత్సాహంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. నాణ్యమైన చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యను కూడా అందిస్తున్న ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

పూర్తి స్థాయిలో పంపిణీ కాని ఎడ్యుకేషన్ కిట్స్ - దీపావళికైనా అందేనా



రాష్ట్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సరానికిగాను ఎడ్యుకేషన్ కిట్లు పూర్తి స్థాయిలో పంపిణీ కాలేదు. కాంట్రాక్టర్లకు పనుల ఆదేశాలు జారీ చేసి, నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ కిట్‌లో పేర్కొన్న వస్తువులన్నీ విద్యార్థులకు పూర్తిగా చేరలేదు. దసరా నాటికి అవన్నీ పూర్తిగా అందుతాయని భావించినప్పటికీ, ఆ లక్ష్యం ఆ స్థాయిలో నెరవేరలేదు 21 వస్తువుల్లో అయిదే అందాయిగురుకులాల్లో 6 లక్షలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వారందరికీ రెండో జత యూనిఫాం కూడా అందలేదు. ప్రభుత్వం ఒక కిట్‌లో 21 వస్తువులు అందించాలని నిర్ణయించింది. అయితే కేవలం 5 వస్తువులు (టెక్స్ట్ బుక్, నోట్‌బుక్స్, కార్పెట్, బెడ్‌షీట్, ప్లేట్-గ్లాస్) మాత్రమే 100 శాతం మందికి అందాయి. మిగతా వస్తువులు 20-60% మాత్రమే పంపిణీ అయ్యాయి. ఈ వస్తువుల సరఫరాపై రెండు నెలలుగా వారానికి మూడుసార్లు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ ఈ అంశంలో ఎటువంటి పురోగతి కనిపించడం లేదు.టెండర్ నిబంధనలను ఉల్లంఘిస్తే సంబంధిత సంస్థల బ్యాంక్ గ్యారెంటీలను జప్తు చేసే అవకాశం ఉన్నప్పటికీ, ఎస్సీ గురుకుల సొసైటీ పీఎంయూ (ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్) ఆ మేరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కనీసం దీపావళికైనా ఈ కిట్లు అందుతాయో లేదో తెలియని పరిస్థితి నెలకొందిఅర్హత గల సంస్థలకు వర్క్ ఆర్డర్లురాష్ట్రంలోని సంక్షేమ గురుకులాలు, కేజీబీవీలు, గిరిజన పాఠశాలల విద్యార్థులకు ఎడ్యుకేషన్? కిట్లను అందించేందుకు ఎస్సీ గురుకుల సొసైటీ ఏప్రిల్ 2న కేంద్రీకృత టెండర్లు పిలించింది. జూన్‌లో అర్హత గల సంస్థలకు వర్క్ ఆర్డర్లు ఇచ్చింది. అయితే వీటిని పొందిన సంస్థలు సకాలంలో సరుకులను సరఫరా చేయలేకపోయాయి.పనులు ప్రారంభం కాలేదుసెప్టెంబర్‌లో విద్యార్థులకు ఒక జత దుస్తుల (యూనిఫాం)ను అందించారు. రెండో జతకు సంబంధించిన పరిస్థితి ఇంకా ఫ్యాబ్రిక్ సేకరణ, కుట్టు ఆర్డర్ల దశలోనే ఉంది. ఈ సంవత్సరం నుంచి విద్యార్థులకు తెలుపు రంగు యూనిఫాంలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వర్క్ ఆర్డర్లు జారీ చేసింది. అయినప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ట్రాక్‌సూట్‌లు, నైట్‌డ్రెస్‌లు, పీటీ సూట్‌ల నమూనాల పరిశీలన ఇంకా జరగలేదు.గోదాములకు చేరుకున్నాయిఈ ఏడాది వాటి పంపిణీ జరిగే అవకాశం లేదని సంక్షేమ శాఖలు భావిస్తున్నాయి. టవల్స్ కూడా అందించలేదు. వస్తువులను నిల్వ చేయడానికి ఉద్దేశించిన ట్రంక్ బాక్సులు సగం మంది విద్యార్థులకు కూడా చేరలేదు. బూట్లు గోదాములకు చేరుకున్నాయని అధికారులు చెబుతున్నా, ఇంకా వాటిని పంపిణీ చేయలేదు. దుప్పట్లు, స్కూల్ బ్యాగులు, షూలు?, సాక్సులు, ఐడీ కార్డులు ఇంకా అందాల్సి ఉంది.రానున్న విద్యా సంవత్సరానికీ ఏర్పాట్లు2026-27 విద్యా సంవత్సరానికి విద్యాంబంధిత సంస్థల బ్యాంక్ గ్యారెంటీలను జప్తు చేసే అవకాశం ఉన్నప్పటికీ, ఎస్సీ గురుకుల సొసైటీ పీఎంయూ (ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్) ఆ మేరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కనీసం దీపావళికైనా ఈ కిట్లు అందుతాయో లేదో తెలియని పరిస్థితి నెలకొందిఅర్హత గల సంస్థలకు వర్క్ ఆర్డర్లురాష్ట్రంలోని సంక్షేమ గురుకులాలు, కేజీబీవీలు, గిరిజన పాఠశాలల విద్యార్థులకు ఎడ్యుకేషన్? కిట్లను అందించేందుకు ఎస్సీ గురుకుల సొసైటీ ఏప్రిల్ 2న కేంద్రీకృత టెండర్లు పిలించింది. జూన్‌లో అర్హత గల సంస్థలకు వర్క్ ఆర్డర్లు ఇచ్చింది. అయితే వీటిని పొందిన సంస్థలు సకాలంలో సరుకులను సరఫరా చేయలేకపోయాయి.పనులు ప్రారంభం కాలేదుసెప్టెంబర్‌లో విద్యార్థులకు ఒక జత దుస్తుల (యూనిఫాం)ను అందించారు. రెండో జతకు సంబంధించిన పరిస్థితి ఇంకా ఫ్యాబ్రిక్ సేకరణ, కుట్టు ఆర్డర్ల దశలోనే ఉంది. ఈ సంవత్సరం నుంచి విద్యార్థులకు తెలుపు రంగు యూనిఫాంలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వర్క్ ఆర్డర్లు జారీ చేసింది. అయినప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ట్రాక్‌సూట్‌లు, ర్థులకు నిత్యావసర వస్తువుల సరఫరా కోసం సంయుక్త టెండర్లను నిర్వహించిన ఎస్సీ గురుకుల సొసైటీ, 2027-28 విద్యా సంవత్సరానికీ ఏర్పాట్లు చేస్తోంది.నిత్యావసర వస్తువులకూ ఇదే పరిస్థితిగురుకుల సొసైటీలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేసే బాధ్యతను పీఎంయూ ఒక నకిలీ కంపెనీకి అప్పగించింది. సెప్టెంబర్ 1 నుంచి సరఫరా జరగాల్సి ఉన్నప్పటికీ, ఆ స్థాయిలో పంపిణీ జరగలేదు. ఫలితంగా, సొసైటీలు సెప్టెంబర్ నెలకు బాధ్యతను పాత కాంట్రాక్టర్‌కే అప్పగించాయి. అక్టోబర్ నాటికి కూడా సరఫరా పూర్తి కాలేదు. పంపిణీ చేయాల్సిన మొత్తం 88 వస్తువులలో, 10-15 వస్తువులు మాత్రమే సరఫరా అయ్యాయి. సరఫరా పూర్తిస్థాయిలో లేకపోవడం వల్ల, విద్యార్థులు కడుపు నిండా భోజనం చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వికారాబాద్ జిల్లాలో ఘోర విషాదం..

- మైనింగ్ క్వారీ గుంతలో మునిగి ఇద్దరు వ్యక్తులు మృతి

బంట్వారం, అక్టోబర్ 24 (తెలంగాణ డైలీ న్యూస్) :

వికారాబాద్ జిల్లా బంట్వారం మండలంలో తీవ్ర విషాదం చోటుచేసు కుంది. బొపునారం గ్రామ సమీపంలో ఉన్న ఒక మైనింగ్ క్వారీ గుంతలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, బొపునారం గ్రామ శివారులో ఉన్న ఓ మైనింగ్ క్వారీలో భారీగా నీరు నిల్వ ఉంది. ఈ నిలిచిపోయిన నీటిలో ఈత కొట్టేందుకు కర్ణాటక రాష్ట్రం కుంచారం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వెళ్లారు. అయితే, గుంతలో లోతు ఎంత ఉందనే అంచనా లేకపోవడం, నీరు ఎక్కువగా ఉండటంతో వారు ప్రమాదవశాత్తు మునిగిపోయారు. గమనించేలోపే ఊపిరిఆడక ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.

– మృతదేహాల వెలికితీత.. పోలీసుల దర్యాప్తు...

ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, అధికారులు అప్రమత్తమయ్యారు. ఘటనా స్థలానికి చేరుకున్న



సహాయక సిబ్బంది, స్థానికుల సహాయంతో నీటిలో నుంచి ఒకరి మృతదేహాన్ని వెలికితీశారు. గల్లంతైన మరో వ్యక్తి మృతదేహం కోసం గాలింపు చర్యలుముమ్మరంగా కొన సాగుతున్నాయి.?ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుంటున్నారు. ప్రమాదం ఎలా జరిగింది, మృతుల పూర్తి వివరాలు ఏమిటనే కోణంలో పోలీసులు ఆరాతీస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

యాసంగిలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం

● సమావేశంలో మాట్లాడుతున్న పాక్స్ చైర్మన్ ఆవుల శ్రీనివాస్



నెక్కొండ అక్టోబరు 23, రెడ్లవాడ ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదల దృష్ట్యా యాసంగిలో వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ఫ్యాక్స్ చైర్మన్ ఆవుల శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం రెడ్లవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనగ, వేరుశనగ, నువ్వులు, పెసర, మినుములు, జొన్న, ఆముదం, కూరగాయలు సాగు చేయాలని సూచించారు. నీటి వనరులను సంరక్షిస్తూ వ్యవసాయ భూములను పరిరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ దగ్గు సంతోష్ గాంధీ, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఉపసర్పంచ్ మేకల ప్రవీణ్, ఏఈవో అరవింద్, ఫ్యాక్స్ సీఈవో ఎం. సురేష్, రైతులు పాల్గొన్నారు.

పీఎన్జీ గ్యాస్ పైప్‌లైన్‌కు అనుమతులు వేగవంతం చేయాలి

● పెండింగ్ అనుమతులను త్వరగా పరిష్కరించాలి

● అధికారులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశం



హనుమకొండ, అక్టోబర్ 23 :
హనుమకొండ పట్టణ ప్రజలకు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) సరఫరా చేసేందుకు చేపట్టనున్న భూగర్భ గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణానికి అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులను సత్వరమే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని సూచించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మేఘా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్ సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పీఎన్జీ గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణం, గ్యాస్ సరఫరా ఏర్పాట్లు, శాఖల వారీగా అవసరమైన అనుమతులు, పెండింగ్ అంశాలపై సమీక్షించారు.ప్రజలకు పైపుల ద్వారా సహజ వాయువు సరఫరా చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పైప్‌లైన్ నిర్మాణానికి అవసరమైన అనుమతుల జారీలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్యాస్ సరఫరా వ్యవస్థను త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంస్థల ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా పౌరసరఫరాల అధికారి మహేందర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, ఎన్‌హెచ్ఏఐ అధికారి లింగయ్య, ఆర్అండ్‌బీ ఈఈ దేవిక చౌహన్, డీపీవో లక్ష్మీ రమాకాంత్, విద్యుత్ శాఖ ఏడీఈ గంగారెడ్డి, మేఘా సంస్థ ప్రతినిధులు హరి, ఎస్‌కే రషీద్, ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్ ప్రతినిధులు, పాల్గొన్నారు.

ఘన వ్యర్థాల నిర్వహణకు ఆధునిక సాంకేతికతను వినియోగించాలి

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి: జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న



వరంగల్, అక్టోబర్ 23 : గ్రేటర్ వరంగల్ నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిం చాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెసింగ్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.శుక్రవారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో ఇంజినీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, ఆస్కి ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఘన వ్యర్థాల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోజువారీగా ఉత్పత్తయ్యే వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆధునిక విధానాలను అనుసరించాలన్నారు. వ్యర్థాల ప్రాసెసింగ్‌లో పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యమివ్వాలని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మహేందర్, ఆస్కి ప్రతినిధి రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డుపై సమరశంఖం!

● డంపింగ్ యార్డును తరలించే వరకు పోరాటం ఆగదు

● ఈ నెల 27 నుంచి పాదయాత్ర చేపడతాం: ఎంపీ ఈటల రాజేందర్

● 25న రౌండ్ టేబుల్ సమావేశం.. అవసరమైతే సకల జనుల సమ్మె

●ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదని హెచ్చరిక



హైదరాబాద్, అక్టోబర్ 23 :
జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు పోరాటం ఆపేది లేదని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27 నుంచి పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ నెల 25న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. అవసరమైతే జవహర్‌నగర్‌లో సకల జనుల సమ్మె చేపడతామని హెచ్చరించారు.

డంపింగ్ యార్డుతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు

ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ జవహర్‌నగర్ డంపింగ్ యార్డు కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలో అత్యధిక మీథేన్ ఉద్గారాలు వెలువడుతున్న ప్రాంతాల్లో జవహర్‌నగర్ ఒకటిగా ఉందని పేర్కొన్నారు. చెత్త నుంచి వెలువడుతున్న విషపూరిత ద్రవాలు చెరువుల్లో కలవడంతో చేపలు చనిపోతున్నాయని ఆరోపించారు. డంపింగ్ యార్డు పరిసరాల్లో నివసిస్తున్న ప్రజలు శ్వాసకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్నారని, మహిళల్లో గర్భస్రావాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ ఆరోపణలపై సమగ్ర శాస్త్రీయ అధ్యయనం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.



ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని పట్టించుకోలేదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ తీవ్ర విమర్శలు చేశారు. గతంలో మల్కాజిగిరి ఎంపీగా పనిచేసిన రేవంత్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజల సమస్యలు తెలిసినా పరిష్కరించలేదని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకగా ఉంటారని ప్రజలు ఎంపీగా గెలిపిస్తే ఆ పదవిని రాజకీయ ఎదుగుదలకు మెట్టుగా ఉపయోగించుకున్నారే తప్ప ఈ ప్రాంత సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. డంపింగ్ యార్డు సమస్యపై రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రిని కలిసినా ఆశించిన ఫలితం రాలేదన్నారు.

కాలుష్య నియంత్రణకు ఆధునిక సాంకేతికత వినియోగించాలి

డంపింగ్ యార్డు నుంచి దుర్వాసన, కలుషిత వ్యర్థ జలాలు బయటకు రాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఈటల డిమాండ్ చేశారు. చెత్త నిర్వహణలో ఇప్పటికే అందుబాటులో ఉన్న పరిష్కారాలను అమలు చేయాలని సూచించారు. ఇందుకోసం నిధుల కొరతను సాకుగా చూపవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే కేంద్ర ప్రభుత్వ సహకారంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించానని, కేంద్ర మంత్రిని కూడా కలిశానని చెప్పారు. హైదరాబాద్ నగర ప్రతిష్ఠను కాపాడాలంటే చెత్త నిర్వహణకు శాశ్వత పరిష్కారం చూపాల్సిందేనన్నారు.

పేదల ఇళ్ల కూల్చివేతలపై విమర్శలు

హైడ్రా చర్యల పేరుతో పేదల ఇళ్లను కూల్చివేశారని ఈటల ఆరోపించారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరుతో పేదలను నిరాశ్రయులను చేయడం సరికాదన్నారు. ప్రజల సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కోసం చేపట్టే ఉద్యమానికి బీజేపీ రాష్ట్ర నాయకత్వం పూర్తి మద్దతు ప్రకటించిందని తెలిపారు.

దసరాకు కొండారెడ్డిపల్లికి.. ఓట్లకు కోడంగల్‌కా?..

■ అభివృద్ధి కొండారెడ్డిపల్లికి.. ఎడారిగా కోడంగల్...

■ కోడంగల్ ప్రజలను ఎన్ని రోజులు మోసం చేస్తారు.

■ రెవెన్యూ డివిజన్ తరలింపును వెంటనే ఆపాలి...

■ ఏరన్‌పల్లి శ్రీనివాస్ డిమాండ్...

కోడంగల్, అక్టోబర్ 24 (తెలంగాణ డైలీ న్యూస్) :
సొంత నియోజకవర్గ ప్రజలపై చూపుతున్న వివక్షను, ముఖ్యమంత్రి తీరును ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఏరన్ పల్లి శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొడంగల్ మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వ వైఖరిపై పలు కీలక ప్రశ్నలు లేవనెత్తారు. ?కోడంగల్ పేరుతో నాలుగు సార్లు ఓట్లు వేయించుకుని ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డి.. అభివృద్ధి అంతా తన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి, బంధువుల రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం లగచర్ల, హకీంపేట్ గ్రామాలకు తరలిస్తూ కొడంగల్ ప్రాంతాన్ని పూర్తిగా ఎడారిగా మారుస్తున్నారు. చివరికి దసరా పండుగను కూడా కొండారెడ్డిపల్లిలో జరుపుకుంటూ, కేవలం కొడంగల్ ప్రజల ఓట్ల కోసం మాత్రమే పగటి వేషాలు వేస్తున్నారు. గత 20



సంవత్సరాలుగా రైల్వే లైను తెస్తామంటూ ప్రజలను మోసం చేస్తున్నారని నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఎన్నికల సమయంలో కోడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ.. "పెట్టేవాడు మనవాడైతే ఏ మూలన కూర్చున్న వస్తుంది" అన్నారు, మరి ఇప్పుడు ఆ అభివృద్ధి ఏడ ఉన్నది? మీ ఒక్క సంతకంతో కొడంగల్ ప్రాంత యువతీ యువకులకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఓట్లు వేయించుకుని, సీఎం అయిన తర్వాత హామీలను అమలు చేయకుండా మోసం చేయడం ఎంతవరకు సమంజసంకాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరువు ఉండదని, పాలమూరు వలస కార్మికులు ముంబై, దుబాయ్, మస్కట్ వెళ్లకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు కదా.. మరి వలసలు ఆగాయా? ?కోడంగల్ ప్రాంతానికి కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలను కొండారెడ్డిపల్లి, లగచర్ల, హకీంపేట్ గ్రామాలకు తరలించడం నిజం కాదా?మా కొడంగల్ అమాయక ప్రజలకు, నాయకులకు ఫోటో దిగి స్టేటస్‌లో, సోషల్ మీడియాలో పెట్టుకోవడం వరకే మీ పాలన పరిమితం చేశారు. మీరు మహా మేధావి.. మా కొడంగల్ ప్రజలు అమాయకులు. ?గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొడంగల్ నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది మీరే. ఇప్పుడేమో రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని హకీంపేట్కు తరలించడం మానుకొని కొడంగల్లోనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా విజ్ఞప్తి ఒక్కటే.. ఇప్పటికైనా కొడంగల్ పైన సవతి తల్లి ప్రేమ చూపించడం మాని, తల్లి ప్రేమను ప్రదర్శించి అన్ని రంగాలలో ఈ ప్రాంతాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నమన్నారు.

సర్వపిండిపై చర్చ'తో వినూత్న కార్యక్రమం

● పట్టభద్రుల సమస్యలపై చర్చకు కొత్త వేదిక

● కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ అభ్యర్థి డా. చింతం ప్రవీణ్ కుమార్

వరంగల్, అక్టోబర్ 23 :
వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ 'సర్వపిండిపై చర్చ' పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ సంప్రదాయ పిండి వంటకమైన సర్వపిండిని వేదికగా చేసుకుని పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గురువారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ



సందర్భంగా డా. చింతం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన 'చాయ్ పే చర్చ' తరహాలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే 'సర్వపిండిపై చర్చ' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. పట్టభద్రులు, విద్యా వంతులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడంతోపాటు విద్యారంగం, ఉపాధి అవకాశాలు, రాజకీయ అంశాలపై చర్చించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సామాన్య ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఈ వేదిక ఉపయో గపడుతుందని తెలిపారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో విద్యావంతుల సమస్యలను చర్చకు తీసుకు రావాలని భావిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పాక శ్రీధర్, చింతం రాజేశ్వర్, జంగిలి దేవరాజు, మట్ట దుర్గాప్రసాద్, చింతల అనిల్, గోసుల ఆనంద్, తిరుపతి నాయక్, బోడకుంట్ల రవికుమార్, కెత్త జయశంకర్, చింతం అమర్ వర్మ, వీరబత్తిని శ్యాంసుందర్, వడ్డే శ్రీనివాస్, రుద్ర శ్రీనివాస్, దీపక్ వరియల్, మేకల కార్తీక్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్.. ‘గ్రీన్ వాటర్’ సరఫరాకు జలమండలి ప్రణాళిక

హైదరాబాద్: హైదరాబాద్‌లో పెరుగుతున్న నీటి అవసరాలు, తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు జలమండలి (హెచ్ ఎండబ్ల్యూ ఎస్ఎస్‌బీ) వినూత్న ప్రణాళికతో ముందుకొచ్చింది. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా శుద్ధి చేసిన మురుగునీటిని (ట్రీటెడ్ వాటర్) నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాలు, రోడ్ల శుభ్రత వంటి పనులకు అందించేందుకు ‘గ్రీన్ వాటర్’ సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనికోసం నగర శివారులోని కోకాపేటలో ప్రత్యేకంగా ఒక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే, అత్యంత విలువైన తాగునీటిని ఇతర అవసరాలకు వాడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.ఈ ప్రణాళిక అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్‌రెడ్డి గురువారం కోకాపేటలో పర్యటించారు. అక్కడి నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను సందర్శించి, శుద్ధి చేసిన నీటి నాణ్యతను ఎలా పరీక్షిస్తున్నారు, ఏయే ప్రమాణాలు పాటిస్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలంటే నాణ్యత విషయంలో రాజీ పడరాదని, నిరంతర పర్యవేక్షణ



అత్యంత కీలకమని స్పష్టం చేశారు. జలమండలి అధికారులతో పాటు ‘తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి’ (టీజీఎస్‌పీసీబీ) అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నీటి పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు.నీటి నాణ్యత పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఎండీ అశోక్‌రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనివల్ల జలమండలి ప్రధాన కార్యాలయం నుంచే నీటి నాణ్యతను నేరుగా పర్యవేక్షించేందుకు వీలవుతుందని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ విధానం వల్ల పర్యవేక్షణలో పారదర్శకత పెరగడమే కాకుండా సరఫరా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించవచ్చని వివరించారు.గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్లకు నీటిని నింపే ప్రక్రియపైనా అశోక్‌రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. ప్రతి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి నీటిని నింపేందుకు పరిమితులు విధించాలని ఆదేశించారు. ఏ ట్యాంకర్‌కు ఎంత నీటిని సరఫరా చేశారనే వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, పరిమితికి మించి నీరు నింపకుండా ఆటోమేటిక్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్యాంకర్లు నిండిన తర్వాత అదనంగా మిగిలే నీరు వృథా కాకుండా, దాన్ని తిరిగి సమీపంలోని చెరువుకు మళ్లించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు.ఈ గ్రీన్ వాటర్ అనేది తాగునీటికి ప్రత్యామ్నాయం కాదని, కేవలం తాగడానికి అవసరం లేని పనులకు మాత్రమే వినియోగించాలని జలమండలి అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిర్మాణ రంగం, పరిశ్రమలు, రోడ్లపై దుమ్ము నియంత్రణ, పార్కులు, హరితహారం మొక్కల సంరక్షణ వంటి పనులకు ఈ నీటిని ఉపయోగించేలా ప్రజలను, సంస్థలను ప్రోత్సహించనున్నారు.

డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో ఖేలో ఇండియా పోటీలు: మంత్రి శ్రీహరి



హైదరాబాద్, అక్టోబరు 23 : తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణకు పకడ్బందీ కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. డిసెంబర్ 11వ తేదీ నుంచి 22వ తేదీ వరకు తెలం గాణలో ఖేలో ఇండియా పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. (శుక్రవారం) ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణ ఏర్పాట్లపై మంత్రి వాకిటి శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఖేలో ఇండియా నిర్వహణను తమ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని వెల్లడించారు.గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. 27 క్రీడాంశాల్లో ప్రతిభ ఆధారంగా క్రీడాకారుల ఎంపిక చేస్తామని వివరించారు. ఎంపిక ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, పోషకాహారం అందించడంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని మార్గనిర్దేశం చేశారు. స్టేడియాలు, క్రీడా పరికరాలు, మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.క్రీడాకారులకు వైద్య సహాయం, వసతి, రవాణా సదుపాయాలు కల్పించాలని దిశానిర్దేశం చేశారు. దేశానికే ఆదర్శంగా ఖేలో ఇండియా పోటీల నిర్వహణ ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

క్యూవీఎస్ఈ యాప్‌తో జాగ్రత్త!



వరంగల్ క్యూవీఎస్ఈ (క్వాంటమ్ వెస్ట్ స్టాక్ ఎక్స్‌ేంజ్) యాప్ ద్వారా ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు జరుగుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర సైబర్ క్రైం విభాగాలు హెచ్చరిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత సూచించారు. సైబర్ నేరగాళ్లు యాప్‌లో ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఇన్‌స్టాల్ చేసుకోవాలని మొబైల్‌ఫోన్ యూజర్లను ఏమార్చుతున్నారని తెలిపారు.భారతదేశ డబ్బును ఫైనాన్స్ ఎక్స్ఛేంజ్ ద్వారా క్రిప్టో కరెన్సీగా మార్చి పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారని, అలా చేస్తే 1 శాతం లాభం వస్తుందని నమ్మిస్తున్నారని తెలిపారు. ఈ తరహా మోసాలకు సంబంధించి తెలంగాణలో ఇప్పటికే 52 కేసులు నమోదయ్యాయన్నారు. అత్యాశకు పోయి కష్టపడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దన్నారు. సైబర్ నేరానికి గురైతే తక్షణమే 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

జీరో నక్సల్ స్టేట్‌గా తెలంగాణ

హైదరాబాద్, అక్టోబరు 23 : నక్సల్స్ సమస్య 1980లో ఉండేదని.. ఇందుకోసం గ్రేహౌండ్స్ ఏర్పాటు చేశామని.. ఈ విభాగానికి దేశవ్యాప్తం గా ప్రాముఖ్యం ఉందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. నక్సల్స్ సమస్య తగ్గిపోయిన తర్వాత గతంలో హైదరాబాద్‌లో బ్లాస్టులు జరిగాయని.. అప్పుడు అక్టోపస్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇటీవల జీరో నక్సల్ స్టేట్‌గా తెలంగాణ ఏర్పాటైందని అన్నారు. రెండేళ్లలో 824 మంది లొంగిపోయా రని.. 302 ఆయుధాలను అప్పగించారని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 36వ రైజింగ్ డే పరేడ్‌ను ఈరోజు (శుక్రవారం) నిర్వహించారు. అమీన్‌పూర్‌లోని టీజీ ఎస్పీఎఫ్ సెక్యూరిటీ అకాడమీలో ఈ వేడుకలు జరిగాయి. ఈ పరేడ్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీజీపీ ఆనంద్, టీజీఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా, హోం ప్రిన్సిపాల్ సెక్రటరీ శిఖా గోయల్ హాజరయ్యారు. 36వ ఆవిర్భావ దినోత్సవం



సందర్భంగా అందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ ఆనంద్ మాట్లాడారు. డ్రగ్స్‌పై పోరాటానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు. .ఇప్పుడు డ్రగ్స్‌పై పోరాటానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశామని డీజీపీ ఆనంద్ వెల్లడించారు. డీజీ స్థాయి అధికారి దీనికి హెడ్‌గా ఉంటారని ప్రస్తావిం చారు. దేశ విదేశాల్లో నేరగాళ్ల కోసం ప్రత్యేక ఆపరేషన్లు చేశారని తెలిపారు. ఇందుకు గాను కేంద్ర హోం శాఖ అవార్డు ఇచ్చిందని అన్నారు. సైబర్ నేరాల కట్టడికి సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని వివరించారు. ఇటీవల సీఎస్‌బీ చేసిన ఎఫర్ట్స్‌కి కేంద్ర హోం శాఖ అవార్డు ఇచ్చిందని తెలిపారు. డయల్ 112 నంబర్‌ను బలోపే తం చేశామని వివరిం చారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ ద్వారా ప్రకృతి విపత్తుల్లో సమర్థవంతంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. పోలీసులు వినియోగించే యాప్స్‌ను పూర్తిగా ఏఐ బేస్డ్‌గా మార్చేసి ్ంజ్ఞుతీ్ఎ పేరుతో అప్‌డేట్ చేశామని తెలిపారు. స్త్రీల భద్రతకు మహిళా భద్రత విభాగం పనిచేస్తోందని వివరించారు. అలాగే, టీ-సేఫ్ యాప్‌ను రూపొందించామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు.డ్రగ్స్‌కు బానిసైన వారికోసం సన్మిత్ర: డీజీపీ సలీంకర్ణాటకలో ‘మనే మనేగే పోలీస్’ పేరుతో సీనియర్ సిటిజన్, పేద ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు కర్ణాటక డీజీపీ ఎంఏ సలీం తెలిపారు. మొత్తం కోటి మందికి పైగా ప్రజల సమస్యలను పోలీసు సిబ్బంది పరిష్కరించినట్లు వివరించారు. ప్రత్యేక మొబైల్ నంబర్‌ను ఏర్పాటు చేసి వాటికీ అత్యవసర సహాయం అందేలా చూస్తున్నామని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వారికోసం ‘సన్మిత్ర’ పేరుతో సెంటర్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా సహకారంతో డ్రగ్స్ కట్టడికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ట్రాఫిక్ ప్రధాన సమస్య అని... రద్దీని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. ‘అస్త్రం’ పేరుతో ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేశామని కర్ణాటక డీజీపీ సలీం పేర్కొన్నారు.

12 లక్షల కార్లు విడుదల చేసే కాలుష్యంతో సమానం

హైదరాబాద్: మహానగరంలో ఇతర ప్రాంతాల ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటుంటే, జవహర్‌నగర్ నివాసితులు మాత్రం నగరం అంతటి నుంచి వచ్చే వ్యర్థాల దుర్వాసనను భరించాల్సిన దుస్థితి నెలకొంది. సుమారు 1.5 కోట్ల జనాభా కలిగిన భాగ్యనగరం, ఈ డంపింగ్ యార్డుపైనే ఆధారపడి, అక్కడే చెత్తను పారబోయడమే అందుకు ప్రధాన కారణం. చెత్త, దుర్వాసన సమస్యతో జవహర్‌నగర్ పరిసర గ్రామాల్లోనూ భయాందోళనలు పెరుగుతున్నాయి. అయితే అధికారులు మాత్రం దీని వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్?రంజన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి ఇటీవల డంపింగ్ యార్డు సమీపంలోని ప్రాంతాలను సందర్శించారు. కానీ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. ఈ ప్రాంతం నుంచి వెలువడుతున్న ప్రమాదకరమైన మీథేన్ వాయువు వ్యాప్తిపైన అధ్యయనం చేయించి, నిజాన్ని తేల్చేందుకు కూడా ప్రయత్నాలు



చేయలేదు.రోజుకు 3,000 టన్నుల వ్యర్థాల పెరుగుదలనగర శివార్లలో ఆధునిక, దుర్వాసన వెదజల్లని వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. సంగారెడ్డి జిల్లాలోని ప్యారానగర్, దుండిగల్, అలాగే రంగారెడ్డి జిల్లాలోని ఖానాపూర్, యాచారం గ్రామాల్లో భూ సర్వేలు కూడా నిర్వహించారు. అయితే స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో ఈ ప్రక్రియ అక్కడితో నిలిచిపోయింది.దీనికి బదులుగా జవహర్‌నగర్‌లో రెండు, దుండిగల్‌లో ఒకటి చొప్పున వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఇవి రోజుకు 2,500 టన్నుల వ్యర్థాలను ప్రాసెస్ చేస్తున్నా, జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు మాత్రం భారం తగ్గడం లేదు. గతంలో రోజుకు 7,500 టన్నులుగా ఉన్న వ్యర్థాల ఉత్పత్తి, ప్రస్తుతం 10,500 టన్నులకు పెరిగింది. మరోవైపు రంగారెడ్డి జిల్లాలోని సిద్ధాపూర్‌లో అత్యాధునిక వ్యర్థాల రీసైక్లింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కూడా అక్కడే ఆగిపోయింది.కార్బన్ డయాక్సైడ్ కంటే 86 రెట్లు ప్రమాదకరంసెంటర్ ఫర్ ఫైనాన్షియల్ అకౌంటబిలిటీ (సీఎఫ్ఏ) వెల్లడించిన అంచనాల ప్రకారం, జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ప్రపంచవ్యాప్తంగా మీథేన్ ఉద్గారాలను విడుదల చేస్తున్న అతిపెద్ద చెత్త కేంద్రాల్లో నాలుగో స్థానంలో ఉంది. కార్బన్‌డయాక్సైడ్‌తో పోలిస్తే మీథేన్ 86 రెట్లు ఎక్కువ ప్రమాదకరమైంది. ప్రస్తుతం జవహర్‌నగర్ డంపింగ్ యార్డు నుంచి గంటకు 5.9 టన్నుల చొప్పున మీథేన్ గాల్లోకి విడుదలవుతోంది. ఇది 12 లక్షల కార్ల ద్వారా వెలువడే కాలుష్యంతో సమానం.

తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు..!

హైదరాబాద్, అక్టోబరు 23 : తెలంగాణ ప్రభుత్వం ఇక నుంచి ఇంటి వద్దకే మీ సేవా, ఆధార్ సేవలు తీసుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. అలాగే, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు ఇంటి వద్దే పొందే అవకాశం కల్పించనుంది. ఆధార్ నమోదు, వివరాల అప్‌డేట్ సేవలు కూడా ఇంటి వద్దకే తీసుకురానున్నట్లు తెలుస్తోంది. మీ సేవా డోర్‌స్టెప్ ద్వారా డెలివరీకి తొలి నెలలోనే అపూర్వ స్పందన వచ్చింది.1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు 3,885 కాల్స్, 1100కు కాల్ చేసి లేదా మీ సేవా పోర్టల్ ద్వారా సేవలు బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలుపుతున్నారు. క్యూల్లో నిలబడే అవసరం లేకుండా ఇంటి వద్దే సేవలు తీసుకువచ్చేలా కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం జఖ=జు పరిధిలోని ప్రాంతాల్లోనే డోర్‌స్టెప్ సేవలు ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. బుక్ చేసుకున్న సేవల ఆధారంగా నిర్దేశిత రుసుములు చెల్లించాలనే షరతును విధించనుంది. తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఈ సేవలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేస్తోంది.

స్వీట్ షాపుల్లో టీజీ సేఫ్ తనిఖీలు.. ఫంగస్ ఉన్న మిఠాయిల గుర్తింపు



హైదరాబాద్, అక్టోబర్ 23: నగరంలోని పలు స్వీట్ షాపులపై టీజీ సేఫ్ ఫుడ్ వింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మొత్తం 12 బృందాలతో ఫుడ్ సేఫ్టీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో అపరిశుభ్ర పరిసరాల్లో స్వీట్లను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. లైసెన్స్ లేకుండానే కొన్ని స్వీట్ షాపులను నిర్వహిస్తున్నారని, అంతేకాకుండా గడువు ముగిసిన లైసెన్స్‌లతోనూ షాపులను నడుపుతున్నట్లు తనిఖీల్లో బయటపడింది.ఎక్స్‌పైరీ ముగిసిన స్వీట్లను తొలగించకుండా విక్రయానికి పెట్టడంతో పాటు గడువు ముగిసిన స్వీట్లను కొత్త స్వీట్ల తయారీలో కలుపుతున్నట్లు టీజీ సేఫ్ అధికారులు గుర్తించారు. పురుగులు, ఫంగస్ ఉన్న పళ్లీలు, స్వీట్లు విక్రయానికి ఉంచినట్లు తనిఖీల్లో తేలింది. తార్నాకలోని వీ/ం.సుదర్శన్ రెడ్డి ప్యూర్ ఘీ స్వీట్స్‌కు టీజీ సేఫ్ అధికారులు దాడులు నిర్వహించారు.

పొదుపు సంఘాల మాటున అక్రమాలు – దొరికిపోతామనే భయంతో రూ. 40 కోట్లు వెనక్కి

హైదరాబాద్:పట్టణ ప్రాంతాల్లో పేదరికాన్ని నిర్మూలించేందుకు అమలు చేస్తున్న మిషన్? ఫర్? ఎలిమినేషన్? ఆఫ్? పావర్టీ ఇన్? మున్సిపల్? ఏరియాస్? (మెప్మా)లో అవినీతి విపరీతంగా పెరిగిపోతోంది. ఈ విషయమై ఫిర్యాదులు అందిన తర్వాత జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు జరిపిన విచారణలో ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తమదాకా వస్తే దొరికిపోతామనే భయంతో రాష్ట్రవ్యాప్తంగా అప్రమత్తమైన అవినీతి సిబ్బంది ఏకంగా రూ.40 కోట్లను బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం గమనార్హం. దీంతో రుణాల మంజూరు ప్రక్రియను పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు అధికారులు కసరత్తులు చేస్తున్నారు.పట్టణ ప్రాంతాల్లోని పేద మహిళలు సంఘాలుగా ఏర్పడి దరఖాస్తు చేసుకుంటే బ్యాంకులు వారికి రుణాలు అందిస్తాయి. వారు వాటిలో చిన్న వ్యాపారాలు చేసుకుని ఉపాధి అవకాశాలు పొందవచ్చు. ఈ రుణాల మంజూరు ప్రక్రియలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీవోలు) కీలక పాత్ర పోషిస్తారు. ఈ సంఘాల సూక్ష్మ రుణ ప్రణాళిక (మైక్రో క్రెడిట్? ప్లాన్?)లను రూపొందించడంలో, వాటిని అధికారులకు సమర్పించడంలో, వారి ఆమోదం పొందిన తర్వాత బ్యాంకుల ద్వారా రుణాలు



ఇప్పించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తారు. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని కొందరు సీవోలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు.తమకు వాటా ఇస్తామని చెప్పే సంఘాలకు మాత్రమే రుణాలు ఇప్పిస్తున్నారు. అసలు పని చేయని వాటికి కూడా రుణాలు మంజూరు చేయిస్తున్నారు. కొంతమంది సీవోలు పొదుపు సొసైటీలకు రుణాలు మంజూరు చేయిస్తున్నారు. అయితే వాటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదు. ఫలితంగా దీనికి సంబంధించిన రుణాల గురించి అధికారులకు తెలియడం లేదు. ఈ సొమ్మును నిబంధనలకు విరుద్ధంగా వినియోగించుకోవాలన్నదే వీరి ఉద్దేశం.ఇంకోవైపు కొందరు సీవోలు మూసివేసిన, ఉనికిలో లేని సంఘాలకు నకిలీ పత్రాలతో రుణాలు ఇప్పించారు. ఉదాహరణకు సరూర్‌నగర్ సర్కిల్‌లో 2,241 సంఘాలు ఉండగా, వాటిలో 1,897 ఉనికిలో ఉన్నాయి. 310 సంఘాలు పని చేయడం లేదు. 34 డిఫాల్ట్ జాబితాలో ఉన్నాయి. ఎల్?బీనగర్ పరిధిలో 1,953 సంఘాలకు 1,783 క్రియాశీలకంగా ఉండగ 118 పని చేయడం లేదు, 52 డిఫాల్ట్ అయ్యాయి. హయత్‌నగర్ సర్కిల్? పరిధిలోని 1,904 సంఘాలలో 1,395 క్రియాశీలంగా ఉన్నాయి, 469 పనిచేయడం లేదు, 40 డిఫాల్ట్ అయ్యాయి.వాస్తవానికి పనిచేయని, డిఫాల్ట్ అయిన సంఘాలకు రుణాలు ఇవ్వకూడదు. అయితే అధికారులు అప్రమత్తమై అలాంటి సంఘాలకు రుణాల మంజూరుపై రాష్ట్రవ్యాప్త విచారణకు ఆదేశించగా వందలాది పొదుపు సంఘాల నుంచి రూ. 40 కోట్లు బ్యాంకుల్లో తిరిగి జమ అయినట్లు తెలుస్తోంది. చాలా మంది సీవోలు ఒకే సర్కిల్‌లో చాలా కాలంగా పనిచేస్తుండటంతో అక్కడి సంఘాల వారు, బ్యాంకుల సిబ్బందితో పరిచయాలు పెంచుకున్నారు.

అనూహ్య పరిణామం.. జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పరిటాల శ్రీరామ్



సత్యసాయి జిల్లా :రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరుస్తూ, తెలుగు దేశం పార్టీ నేత పరిటాల శ్రీరామ్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దిగారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం నల్లచెరువు జడ్పీటీసీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఆయన ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. ఎలాంటి హడావుడి లేకుండా నిరాడంబరంగా ఈ ప్రక్రియ పూర్తి చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది.నామినేషన్ల స్వీకరణకు చివరి రోజైన శుక్రవారం, పరిటాల శ్రీరామ్ కొత్తచెరువులోని శ్రీ సత్యసాయి జిల్లా పరిషత్ కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన వెంట కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు ఉన్నారు. కదిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని నల్లచెరువు నుంచి ఆయన పోటీకి దిగడం రాజకీయంగా ప్రాధాన్యం సం తరించుకుంది.శ్రీ సత్యసాయి జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని కైవసం చేసుకునే వ్యూహంలో భాగంగానే, టీడీపీ అధిష్ఠానం పరిటాల శ్రీరామ్‌ను జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలోకి దించినట్లు తెలుస్తోంది. జిల్లా జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా ఆయనే ఉంటారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ పరిణామం చోటుచేసుకుంది. నవంబర్ 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు జరగనుంది. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణల గడువు ముగిశాక తుది అభ్యర్థుల జాబితా వెలువడనుంది.

పులివెందులలో నామినేషన్ల వేళ హై టెన్షన్.. అవినాశ్ రెడ్డి ఇంటికి పోలీసుల నోటీసులు

పులివెందుల:పులివెందులలో ఉద్రిక్తతల మధ్య నామినేషన్ల పర్వం పట్టణంలో ర్యాలీలు, సభలపై నిషేధం ఉందన్న పోలీసులు నలుగురు లేదా ఐదుగురికి మించి గుమికూడకూడదని హెచ్చరిక కడప జిల్లా పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగుతోంది. శాంతి భద్రతల పరిరక్షణ పేరుతో పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ఇందులో భాగంగా వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి నివాసానికి పోలీసులు అధికారికంగా నోటీసులు జారీ చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది.పులివెందుల పట్టణంలో బీఎన్ఎస్ సెక్షన్ 163, పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 కింద కఠిన ఆంక్షలు అమల్లో ఉన్నాయని పులివెందుల అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పేరుతో జారీ చేసిన నోటీసులో స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎలాంటి ర్యాలీలు, బహిరంగ సభలు, ధర్నాలకు అనుమతి లేదని తెలిపారు. నలుగురు లేదా ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడితే



నిబంధనల ఉల్లంఘనగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే, పోలీసుల చర్యలపై ఎంపీ అవినాశ్ రెడ్డితో పాటు వైసీపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకునేందుకే అధికార పక్షం ఒత్తిడితో పోలీసులు ఈ ఆంక్షలు విధిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాన్ని అణిచి వేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టణంలో భారీగా పోలీసులను మోహరించారు. కడప జిల్లా పులివెందులలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికార యంత్రాంగం, పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా అధికార పార్టీకి చెందిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం ఉదయం పులివెందులలోని ఆయన స్వగృహానికి వెళ్లిన పోలీసులు, నేరుగా ఇంటికి నోటీసులు అంటించారు.జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల వేళ క్షేత్రస్థాయిలో కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నట్లు నోటీసుల్లో పోలీసులు స్పష్టం చేశారు. నాయకులు, రాజకీయ పార్టీలు ఎలాంటి ర్యాలీలు, బహిరంగ సమావేశాలు నిర్వహించరాదని తేల్చి చెప్పారు. నిబంధనల ప్రకారం ఐదుగురికి మించి ఒకేచోట గుమిగూడినా అది కచ్చితంగా ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందకే వస్తుందని స్పష్టం చేశారు. ఈ ఆంక్షలను ఏమాత్రం ఉల్లంఘించినా చట్టపరమైన కఠిన చర్యఅధికార పార్టీకి చెందిన కడప ఎంపీ వైఎస్ లు తీసుకుంటామని ఎంపీకి ఇచ్చిన నోటీసుల్లో గట్టి హెచ్చరికలు జారీ చేశారు. పరిషత్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకే ముందస్తుగా ఈ ఆంక్షలు అమలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే, సిట్టింగ్ ఎంపీ ఇంటికే పోలీసులు నేరుగా వెళ్లి నోటీసులు అంటించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు: చంద్రబాబుపై జగన్ ఫైర్

అమరావతి, :ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో రావణ కాసుర పాలన నడుస్తోందని ఆయన మండి పడ్డారు. నామినేషన్ కేంద్రాల వద్ద వైసీపీ అభ్యర్థులపై దాడులు చేసి, వారి నామినేషన్ పత్రాలను చించివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేయడం, పోలీస్ స్టేషన్లకు పిలిపిం చడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ అక్రమాలపై తాము ఆధారాలు సేకరించి రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ), గవర్నర్‌తో పాటు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించామని తెలిపారు.తమ పిటిషన్‌పై స్పందించిన సుప్రీం కోర్టు, అభ్యర్థుల తుది జాబితా ప్రకటనను అక్టోబర్ 25 వరకు వాయిదా వేయాలని, నామినేషన్ల దాఖలుకు స్వేచ్ఛ కల్పించాలని, అభ్యర్థులకు రక్షణ, సీసీటీవీ రికార్డింగ్ ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని జగన్



గుర్తుచేశారు. అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 19 మున్సిపాలిటీలలో తమ అభ్య ర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, కానీ ఎస్ఈసీ కేవలం పరిమిత సంఖ్యలో కొన్ని చోట్ల మాత్రమే రీ-నామినేషన్లకు అవకాశం ఇచ్చిం దని జగన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏకపక్ష విజయాల కోసం చంద్రబాబు నిబంధనలు మార్చుతున్నారని, ఇది మహాభారతంలోని మాయాజూదాన్ని తలపిస్తోందని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు, ఏకగ్రీవాలపై వైసీపీ నేతల ఫేక్ ప్రచారాలు బయటపడుతున్నాయి. ఈ ఎన్నికల్లో హోరాహోరీగా నామినేషన్లు దాఖలవుతున్నాయని అసత్యపు ప్రచారాలకు ఫ్యాన్ పార్టీ కేడర్ దిగుతున్నారు. తెలుగుదేశం పార్టీ కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేసినట్లు వైసీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. 28 జిల్లాల్లో 9829 ఎంపీటీసీలకు గానూ మొత్తం 32,095 నామినేషన్లు దాఖలైనట్లు వైసీపీ నేతలు ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. మొత్తం 15,017 నామినేషన్లను టీడీపీ అభ్యర్థులు దాఖలు వేశారు. ఇప్పటికీ 12,419 నామినేషన్లను వైసీపీ అభ్యర్థులు దాఖలు చేశారు. జనసేన పార్టీ తరపున 2073 మంది నామినేషన్లను దాఖలు చేశారు. బీజేపీ నుంచి 562 నామినేషన్లు దాఖలయ్యాయి. 28 జిల్లాల్లో 659 జెడ్పీటీసీ స్థానాలకు గానూ మొత్తం 2805 నామినేషన్లు దాఖలు అయ్యాయి.వైసీపీ నుంచి 1092 మంది నామినేషన్లు వేశారు. తెలుగుదేశం పార్టీ తరపున 1055 నామినేషన్లు దాఖలయ్యాయి. జనసేన పార్టీ నుంచి 178, బీజేపీ తరపున 111 నామినేషన్లు దాఖలయ్యాయి. 2020లో జరిగిన పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీగా ఏకగ్రీవాలైన విషయం తెలిసిందే. నాడు జరిగిన పట్టణ స్థానిక సంస్థల్లో 20.72 శాతం ఏకగ్రీవాలను వైసీపీ చేసుకుంది. జగన్ మోహన్ రెడ్డి పాలనలో జరిగిన గ్రామీణ స్థానిక సంస్థల్లో 24 శాతం మేర ఎంపీటీసీ స్థానాలు, 19 శాతం మేర జెడ్పీటీసీ స్థానాలను ఏకగ్రీవంగా బలవంతంగా చేజిక్కించుకున్నారు. వైసీపీ నేతల విధ్వంసాలు, దాడులతో గొడవలను సృష్టించి ఏకగ్రీవం చేసుకుని విజయం సాధించామని నాడు జగన్ అండ్ కో ప్రకటించిన విషయం తెలిసిందే.

తాడిపత్రిలో ఫ్యాక్షన్ లేకుండా చేస్తా.. జేసీ ప్రభాకర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

అనంతపురం జిల్లా, అక్టోబరు 23 :



అభివృద్ధి అంటే ప్రభుత్వం ఇచ్చే నిధులతో కాదని. సొంత ఆలోచనలతో నిధులు తేవడాన్ని అభివృద్ధి అంటారని మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి మున్సిపల్ కార్యాలయానికి తన సొంత ఆలోచనలతో నిధులు తెచ్చి రూపురేఖలు మార్చనని చెప్పుకొచ్చారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని మండలాల జెడ్పీటీసీ అభ్యర్థులతో కలిసి నామినేషన్ కేంద్రం వద్దకు ప్రభాకరరెడ్డి వచ్చారు. జెడ్పీటీసీ అభ్యర్థులతో కలిసి జిల్లా పరిషత్‌లో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు.తాడిపత్రికి ఇంటర్నేషనల్ డ్రైవింగ్ లైసెన్స్ సెంటర్..అనంతపురం జిల్లా పరిషత్‌ను అభివృద్ధి చేస్తామని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. త్వరలోనే తాడిపత్రికి ఇంటర్నేషనల్ డ్రైవింగ్ లైసెన్స్ సెంటర్ వస్తోందని అన్నారు. దేశంలో రెండు ప్రాంతాల్లో మాత్రమే ఈ లైసెన్స్ సెంటర్స్ ఉన్నాయని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ యల్లనూరు జెడ్పీటీసీగా ఎంటెక్ చదివే అమ్మాయిని పోటీలో పెడుతున్నానని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయిన పర్వాలేదని, తాడిపత్రిలో ఫ్యాక్షన్ లేకుండా చేస్తానని స్పష్టం చేశారు.స్థానిక ఎన్ని కలంటే భయం లేదు..స్థానిక ఎన్నికలంటే తనకు భయం లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి చెప్పారు. స్థానిక ఎన్నికల్లో తన కొడుకు, తాను పోటీ చేశా, తన అన్న కూడా గతంలో పనిచేశారని.. అందుకే భయం లేదని అన్నారు. రాబోయే రోజుల్లో తాను, కేతిరెడ్డి పెద్దారెడ్డి రాళ్లు వేసుకుంటూ.. జనం తమ ఇద్దరి మీద రాళ్లు వేస్తారని చమత్కరించారు. ప్రజల్లో మార్పు వచ్చిందని.. 2028లో రాజకీయ నాయకులను మెట్టు(చెప్పు)తో కొడుతారని చెప్పారు. రాబోయే

ఎన్నికల్లో మారణాయుధాలను చూపి బెదిరించడం దుర్మార్గం

నెల్లూరు, అక్టోబర్ 23: కూటమి ప్రభుత్వ హయాంలో ఆత్మకూరులో రూ.117 కోట్లతో అభివృద్ధి జరిగిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.(శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. రూ.29 కోట్లతో సిమెంట్ రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతల మీదుగా నాలుగు లైన్ల రోడ్డును ప్రారంభించుకున్నామని



తెలిపారు. ఎమ్ఎస్ఎమ్ఈ (మీవీజు) పార్కుకు 30కి పైగా పరిశ్రమలు వచ్చాయని... 20 ఎకరాల్లో స్టేడియం నిర్మిస్తున్నామని చెప్పారు.వైసీపీ హయాంలో ఒక్క అభివృద్ధి జరగలేదని మంత్రి విమర్శించారు. ఒక్క పరిశ్రమ వస్తే, దానిని కడప జిల్లాకు తరలించుకుపోయారని మండిపడ్డారు. ఆత్మకూరులో ఏం చేశారో చూపిస్తే... తాము వచ్చి చూస్తామన్నారు. అసత్య ఆరోపణలు సరికావని.. ప్రజలు సహించబోరని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు బొమ్మిరెడ్డి కుటుంబసభ్యులు ముందుకొచ్చారని తెలిపారు. డాక్టర్ బొమ్మిరెడ్డి షకీలా మున్సిపల్ చైర్మన్‌గా పోటీ చేస్తున్నారని... ఆమె గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.తుపాకులు, పిస్టళ్లు, గన్స్ కొన్ని కుటుంబాలు, ప్రాంతాలకే పరిమితమని ఆనం అన్నారు. ఎన్నికల్లో మారణాయుధాలను చూపి ప్రజలని బెదిరించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మా రక్షణకి మా వద్ద వెపన్స్ ఉన్నాయి. అలా అని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లం. అటువంటి చర్యలని ప్రజలు సహించరు' అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

కూటమిలో సీట్ల సర్దు'పాట్లు' - చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమైన పవన్‌కల్యాణ్

అమరావతి, :రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో నామినేషన్ల గడువు ముగుస్తున్న వేళ కూటమిలో సీట్ల సర్దుబాటు వ్యవహారం కీలక మలుపు తిరిగింది. దీంతో సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మరోసారి భేటీ అయ్యారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలపై ఇంకా ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ముఖ్య మంత్రి చంద్రబాబు నివాసానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేరుకుని ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నామినేషన్లకు చివరి రోజు కావడంతో మూడు పార్టీల్లోనూ ఆశావహులు తమకు అవకాశం ఉన్న చోట్ల పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు.ఈ పరిస్థితుల్లో సీట్ల పంపకాలపై ఇరు నేతలు చర్చించి, కూటమి పార్టీల మధ్య ఏకాభిప్రాయం సాధించడంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు కీలకం కానుండటంతో అప్పటిలోగా అసంతృప్త నేతలను బుజ్జగించి, రెబల్ అభ్యర్థుల పోటీని తగ్గించడం అధినేతలకు సవాలుగా మారింది. సీట్ల సర్దుబాటులో పార్టీ ప్రయోజనాలు, స్థానిక నేతల ఆశలు, కూటమి సమన్వయం ఈ మూడింటినీ సమతుల్యం చేస్తూ వివాదాలకు పరిష్కారం చూపడంపైనే తాజా చర్చల దృష్టి సారించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కూటమి అధినేతలకు కీలక పరీక్ష : స్థానిక



పోరులో సీట్ల సర్దుబాటు కూటమి అధినేతలకు కీలక పరీక్షగా మారింది. వీఐఎ్ఐ లకు నామినేషన్ల గడువు ముగుస్తున్న వేళ ఆశావహుల పోటీ, రెబల్స్ బెదర మధ్య కూటమి సమన్వయంపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చర్చించారు. ముఖ్యమంత్రి నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల తాజా పరిణామాలతో పాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల పంపకాలపై చర్చించినట్లు తెలుస్తోంది.అదే ఫార్ములానే అనుసరిస్తారా? : మున్సిపల్ ఎన్నికల్లో 123 స్థానాలకు గాను జనసేనకు 24, బీజేపీకి 9 స్థానాలు కేటాయించారు. అంటే జనసేనకు దాదాపు 20శాతం మేర, బీజేపీకి 7శాతం మేర సీట్లు కేటాయింపు జరిగింది. ఇదే ఫార్ములానే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ అనుసరిస్తారా? లేక స్థానిక పరిస్థితులు, పార్టీల బలాబలాలను బట్టి సీట్ల పంపకాల్లో మార్పులు చేస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే మూడు పార్టీల ఆశావహులు తమకు అవకాశం ఉన్న చోట్ల నామినేషన్లు దాఖలు చేయడంతో సీట్ల సర్దుబాటుపై ఏకాభిప్రాయం సాధించడం అధినేతలకు సవాలుగా మారింది.సర్దుబాటుకు మార్గం సుగమమైందా? : నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా అసంతృప్తులను బుజ్జగించి, రెబల్ అభ్యర్థుల పోటీని తగ్గించగలిగితేనే క్షేత్రస్థాయిలో కూటమి ఐక్యతకు బలం చేకూరనుంది. పార్టీ శ్రేణుల ఆకాంక్షలు, స్థానిక రాజకీయ సమీకరణాలు, మిత్రపక్షాల మధ్య సమతుల్యత ఈ మూడింటినీ సమన్వయం చేయడంపైనే సీట్ల పంపకాల సక్సెస్ ఆధారపడి ఉంది. 40 నిమిషాల భేటీతో సర్దుబాటుకు మార్గం సుగమమైందా? లేక ఇంకా కొన్ని స్థానాలపై చర్చలు కొనసాగాల్సి ఉందా? అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది.

కొల్లూరు మండలంలో ఎడతెరిపి లేని వర్షం - నామినేషన్ అభ్యర్థులకు ఇబ్బందులు

బాపట్ల జిల్లా: కొల్లూరు మండలంలో శుక్రవారం ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో జనజీవనం స్తంభించింది. కొల్లూరులోని లోతట్టు ప్రాంతాల్లో రోడ్లు, గృహాల్లోకి వర్షపు నీరు చేరింది. రోడ్లపై నీరు చేరడంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మరోవైపు కొల్లూరు ఎంపీడీఓ కార్యాలయంలోకి భారీగా వర్షం నీరు చేరింది. కార్యాలయ ఆవరణ మొత్తం నీటితో నిండిపోయింది. ప్రస్తుతం ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నామినేషన్ అభ్యర్థులు వేచి ఉండే ప్రదేశంలోనూ వర్షపు నీరు నిల్వడంతో అభ్యర్థులు నీళ్లలోనే నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది.పిడుగులతో కూడిన వర్షం:



రాష్ట్రంలో పలు జిల్లాలకు పిడుగులతో కూడిన వర్ష సూచన ఉన్నట్లు అధికారులు తెలిపారు. నెల్లూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. ఏలూరు, కృష్ణా, చిత్తూరు, కడప, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని సూచించారు.మత్స్యకారులు వెంటనే తీరానికి: తూర్పు మధ్య- ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. శనివారం నాటికి అదే ప్రాంతంలో వాయుగుండంగా రూపాంతరం చెందనుంది. ఆదివారం తీవ్ర వాయుగుండంగా బలపడి ఈ నెల 26 ఉదయానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడే అవకాశం ఉంది. తుపాను ఆ తర్వాత రెండు రోజుల్లో ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల వైపు కదిలే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం ప్రభావంతో ఏపీలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మత్స్యకారులు వెంటనే తీరానికి తిరిగి రావాలని కోరింది.


ముగ్గురు ఐపీఎస్‌లను తొలగించండి.. రాష్ట్రపతికి వైసీపీ ఎంపీ గురుమూర్తి లేఖ

అమరావతి :



ఆంధ్రప్రదేశ్‌లో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులను ఎన్నికల విధుల నుంచి తక్షణమే తొలగించాలని కోరుతూ వైసీపీ ఎంపీ గురుమూర్తి రాష్ట్రపతి, భారత ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి సహా పలువురు ఉన్నతాధికారులకు లేఖ రాశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆయన తన లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు.డీఐజీ కోయ ప్రవీణ్, అన్నమయ్య ఎస్పీ ధీరజ్ కనుబిల్లి, కడప ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌లను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు. 2019 ఎన్నికల సమయంలోనూ డీఐజీ కోయ ప్రవీణ్‌పై పక్షపాత ఆరోపణలు రావడంతో ఎన్నికల సంఘం ఆయన్ను విధుల నుంచి తొలగించిందని, అలాంటి అధికారిని మళ్లీ నియమించడం నిబంధనలకు విరుద్ధమని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో పుంగనూరు, పులివెందుల, కమలాపురం, బద్వేల్ వంటి ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థులపై దాడులు జరిగాయని, వారిని అడ్డుకున్నారని గురుమూర్తి ఆరోపించారు. ముఖ్యంగా పుంగనూరులో తమ పార్టీ ఒక్క నామినేషన్ కూడా దాఖలు చేయలేకపోయిందని పేర్కొన్నారు. పోలీసుల పక్షపాత వైఖరి, పర్యవేక్షణ లోపాలపై స్వతంత్ర విచారణ జరిపించాలని, అభ్యర్థులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని ఆయన తన లేఖలో కోరారు.

రెండు మూడు సినిమాలతో కనిపించకుండా మాయం అయ్యింది.



తెలుగు సినీ పరిశ్రమలో కొంతమంది నటీనటులు తమ అందం, అభినయంతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటారు. అయితే వరుసగా సినిమాలు చేసినప్పటికీ, కొంతకాలం తర్వాత వెండితెరకు దూరమవుతుంటారు. అలాంటి నటీమణుల్లో ఒకరు సలోని. ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులను తన అందంతో, నటనతో ఆకట్టుకున్న ఈ భామ.. ముఖ్యంగా సునీల్ హీరోగా నటించిన మర్యాద రామన్న సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అప్పట్లో ఆమెను చూసిన ప్రేక్షకులు ఇప్పుడు ఆమె ఎలా ఉందో తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కమెడియన్‌గా తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్.. ఆ తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆయన హీరోగా నటించిన అందాల రాముడు మంచి గుర్తింపు తెచ్చిపెట్టగా, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన మర్యాద రామన్న ఆయన కెరీర్‌లో మరో కీలక చిత్రంగా నిలిచింది. 2010లో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాధారణ కథకు భిన్నమైన నేపథ్యం, ఆసక్తికరమైన కథనం, కామెడీతో పాటు ఉత్కంఠను కలగలిపిన తీరు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కమెడియన్‌గా తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్.. ఆ తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆయన హీరోగా నటించిన అందాల రాముడు మంచి గుర్తింపు తెచ్చిపెట్టగా, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన మర్యాద రామన్న ఆయన కెరీర్‌లో మరో కీలక చిత్రంగా నిలిచింది. 2010లో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాధారణ కథకు భిన్నమైన నేపథ్యం, ఆసక్తికరమైన కథనం, కామెడీతో పాటు ఉత్కంఠను కలగలిపిన తీరు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా

బిగ్‌బాస్ 10 చైత్ర రాయ్ కూతుళ్లను చూశారా



బిగ్ బాస్ తెలుగు సీజన్ 10లో ఆరో కంటెస్టెంట్ గా హౌస్ లోకి అడుగు పెట్టింది సీరియల్ నటి చైత్ర రాయ్. తన 10 నెలల బిడ్డను సైతం వదిలేసి ఈ రియాలిటీ షోలోకి అడుగు పెట్టిందీ అందాల తార. అప్పటికే బుల్లితెరపై మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ బిగ్ బాస్ హౌస్ లో చాలా రోజుల పాటు ఉంటుందనుకున్నారు కానీ బిగ్ బాస్ హౌస్ లో కుదురుకునేలోపే చైత్ర రాయ్ ఎలిమినేట్ అయిపోయింది. మొదటి వారంలోనే ఆమె బయటకు వచ్చేసింది. దీంతో ఆమె అభిమానులు చాలా నిరాశకు లోనయ్యారు. తనను తాను నిరూపించేకునేందుకు చైత్ర కు కనీసం ఒక్క అవకాశం కూడా రాలేదని బిగ్ బాస్ ఫ్యాన్స్ ఫీలయ్యారు.కానీ బిగ్ బాస్ హౌస్ లో కుదురుకునేలోపే చైత్ర రాయ్ ఎలిమినేట్ అయిపోయింది. మొదటి వారంలోనే ఆమె బయటకు వచ్చేసింది. దీంతో ఆమె అభిమానులు చాలా నిరాశకు లోనయ్యారు. తనను తాను నిరూపించేకునేందుకు చైత్ర కు కనీసం ఒక్క అవకాశం కూడా రాలేదని బిగ్ బాస్ ఫ్యాన్స్ ఫీలయ్యారు. కాగా బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చిన చైత్ర మళ్లీ సీరియల్స్, టీవీ షోలతో బిజీ అవుతోంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా తన ఇద్దరు కూతుళ్లతో కలిసి దిగిన క్యూట్ ఫొటోలను ఇన్ స్టా గ్రామ్ లో షేర్ చేసుకుంది. దసరాను సెలబ్రేట్ చేసుకున్న ఆమె ఈ ఫొటోలను అందరితో పంచుకున్నారు.కాగా బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చిన చైత్ర మళ్లీ సీరియల్స్, టీవీ షోలతో బిజీ అవుతోంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా తన ఇద్దరు కూతుళ్లతో కలిసి దిగిన క్యూట్ ఫొటోలను ఇన్ స్టా గ్రామ్ లో షేర్ చేసుకుంది. దసరాను సెలబ్రేట్ చేసుకున్న ఆమె ఈ ఫొటోలను అందరితో పంచుకున్నారు. ప్రస్తుతం నటి చైత్ర రాయ్ షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ గా మారాయి. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. చైత్ర ఇద్దరు కూతుళ్లు చాలా క్యూట్ గా ఉన్నారంటూ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు.ప్రస్తుతం నటి చైత్ర రాయ్ షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ గా

మీరంటే నాకు చాలా ఇష్టం.. ఆ హీరోకు ప్రపోజ్ చేసిన శ్రీముఖి



స్టార్ యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. బుల్లితెరపై పలు షోలు, ఈవెంట్లతో తనదైన శైలిలో ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తూ టాప్ యాంకర్లలో ఒకరిగా కొనసాగుతోందీ అందాల తార. ఓవైపు టీవీ షోస్, ఈవెంట్స్ చేస్తూనే మరోవైపు అప్పుడుప్పుడు సినిమాల్లోనూ కనిపిస్తోంది బుల్లితెర రాములమ్మ. ఇటీవల 'బిగ్ బాస్ అగ్నిపరీక్ష సీజన్ 2' కార్యక్రమానికి హోస్ట్‌గానూ వ్యవహరించి తనదైన శైలిలో ఆకట్టుకుంది శ్రీముఖి. ఇదిలా ఉంటే తాజాగా ఈ యాంకరమ్మ హోస్ట్ గా చేస్తోన్న ఓ టీవీ షోకు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ గెస్టుగా హాజరయ్యాడు. ముక్కు అవినాష్, ఎక్స్ట్రా హరి , యాదమ్మ రాజు వంటి స్టార్ కమెడియన్స్ కూడా ఈ షోలో ఉన్నారు. ఈ నేపథ్యంలో గెస్టుగా వచ్చిన తమన్ మ్యూజికల్ కాన్సర్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తమన్, శ్రీముఖిల మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. ఇందులో భాగంగానే ఓ మెగా హీరోకు లైవ్ లో ప్రపోజ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది శ్రీముఖి. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ప్రోమో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రోమో విషయానికి వస్తే.. సినిమా ఇండస్ట్రీలో మీ బెస్ట్ ఫ్రెండ్స్ గురించి చెప్పండి అని తమన్ ను అడిగింది శ్రీముఖి . అఖిల్, సాయి ధరమ్ తేజ్ పేర్లను చెప్పాడు తమన్. ఆ వెంటనే శ్రీముఖి మాట్లాడుతూ.. సాయి ధరమ్ తేజ్ కి ఇప్పుడే ఫోన్ చేసి అర్జెంటుగా ఒక లక్ష రూపాయలు కావాలని అడగండి అని టాస్క్ ఇచ్చింది. తమన్ శ్రీముఖి చెప్పినట్టు సాయిధరమ్ తేజ్ కి ఫోన్ చేసి.. 'నువ్వు నా ఫ్రెండేనా ?అని అడిగాడు. దానికి సాయి ధరంతేజ్ 'కాదు' అని తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చాడు.ఆ తర్వాత తమన్ మాట్లాడుతూ 'నేను ఏదైనా సహాయం అడిగితే చేస్తావా లేదా అని అడగ్గా.. సాయి చేస్తానని చెప్పాడు. అప్పుడు తమన్ 'నాకు ఒక లక్ష రూపాయలు కావాలి. పొద్దున్నే ఇచ్చేస్తాను' అని అడిగాడు. 'ఇంత ఫాస్ట్ గా ఎలా ఇస్తావురా' అని సాయిధరమ్ తేజ్ అడిగితే శ్రీముఖి.. నా ఫ్రెండ్స్ దగ్గర తెచ్చి ఇస్తానని చెప్పు అని సైలెంట్ గా చెబుతుండగానే అవతలివైపు నుంచి సాయిధరమ్ తేజ ఆ అమ్మాయి ఎవరు అంటూ గొంతు పట్టేశాడు. తమన్ మాట్లాడుతూ.. 'రేయ్ నువ్వు కూడా స్మెల్ కూడా పట్టేస్తున్నావా? ? ఇక్కడ ఒక అమ్మాయి ఉంది. పెళ్లి చేసుకుంటావా అని థమన్ ప్రశ్నించగా? ఎవరు అని సాయి ధరమ్ తేజ్

బిగ్ బాస్ ఇంట్లో గోట్ ఆఫ్ ఎండ్యురెన్స్ టాస్క్.. చివర్లో ఊహించని ట్విస్ట్.. నరేష్, శివ్ కన్నీళ్లు!



బిగ్ బాస్ ఇంట్లో గురువారం ఎపిసోడ్‌లో 'గోట్ ఆఫ్ ఎండ్యురెన్స్' టాస్క్ ఆసక్తికరంగా సాగింది. ఎల్లో టీమ్‌లోని కంటెస్టెంట్లకు గ్రీన్ జోన్‌లోకి వెళ్లేందుకు బిగ్ బాస్ ఓ అవకాశం ఇచ్చాడు. ఈ టాస్క్‌లో చివరి వరకు నిలబడటమే కాకుండా, బరువును ఎక్కువసేపు మోయడం కంటెస్టెంట్లకు పెద్ద సవాల్‌గా మారింది. తొలుత ఈ గేమ్‌కు శ్వేతను సంచాలక్‌గా నియమించాడు బిగ్ బాస్. టాస్క్‌లో భాగంగా రెడ్ టీమ్ సభ్యులు ఎల్లో టీమ్ కంటెస్టెంట్లకు బిగ్ బాస్ సూచించిన వెయిట్స్‌ను తగిలించాలి. ఈ క్రమంలో సంచాలక్ పిలిచిన కంటెస్టెంట్‌కు నిర్ణీత బరువును జత చేస్తూ ఆటను కొనసాగించారు. అయితే మొదట్లోనే అర్కేకు అవకాశం ఇవ్వగా.. అతడు నాలుగు వెయిట్స్‌ను వర్షిణికి తగిలించడంతో ఆమెపై భారం పెరిగింది.ఈ టాస్క్‌లో శివ్, త్రిగుణ్, దేబ్జానీ, వర్షిణిలను ఎక్కువగా టార్గెట్ చేశారు. మరోవైపు ముకేష్, నరేష్, రామ్ ప్రసాద్, అమన్‌లకు తొలుత పెద్దగా వెయిట్స్ వేయలేదు. ముఖ్యంగా ముకేష్, రోహిత్ గ్యాంగ్ శివ్, త్రిగుణ్‌లపై ఎక్కువగా ఫోకస్ పెట్టినట్లు కనిపించింది. వర్షిణి ఎక్కువ బరువును మోయలేక ముందుగానే కుప్పకూలిపోయింది. కళ్లు తిరిగి కిందపడటంతో టాస్క్ మరింత ఉత్కంఠగా మారింది. ఆ తర్వాత శివ్ సుమారు 32 కిలోల బరువును మోస్తూ అందరి టార్గెట్‌గా నిలిచాడు. చివరకు అతడు కూడా భారాన్ని తట్టుకోలేక ఆట నుంచి తప్పుకున్నాడు. నీతూ సైతం చాలాసేపు వెయిట్స్ మోసిన తర్వాత టాస్క్‌ను వదిలేసింది.ఇక త్రిగుణ్‌పై కూడా వెయిట్స్ పెరుగుతూనే వచ్చాయి. రోహిత్, సుధీర్, షాలినీ అతడిని ఎక్కువగా టార్గెట్ చేయడంతో చివరకు త్రిగుణ్ కూడా ఆట నుంచి తప్పుకున్నాడు. అనంతరం శివ్, త్రిగుణ్‌లు ముకేష్‌ను టార్గెట్ చేయగా.. అతడు కూడా టాస్క్ నుంచి వైదొలిగాడు. ఆ తర్వాత అమన్, రామ్ ప్రసాద్, నరేష్ మిగిలిన సమయంలో వంశీ, శ్వేత వెయిట్స్‌ను బ్యాలెన్స్ చేసే ప్రయత్నం చేశారు. అయితే కొంతసేపటికి రామ్ ప్రసాద్ కూడా ఆట నుంచి తప్పుకోవడంతో అమన్, నరేష్ మాత్రమే మిగిలారు. ఈ దశలో ఎక్కువమంది అమన్‌కు వెయిట్స్ వేస్తూ అతడిని టార్గెట్ చేశారు. రామ్ ప్రసాద్, ముకేష్, శివ్ తదితరులు అమన్‌పై బరువును పెంచడంతో అతడికి పరిస్థితి మరింత కష్టంగా మారింది. మరోవైపు నరేష్‌కు మాత్రం తక్కువ వెయిట్స్ వేయడంతో అతడు చివరి వరకు నిలబడగలిగాడు.

నా వైఫ్ మిస్సింగ్ సినిమా రివ్యూ



కథ:బాల సుబ్రమణ్యం (వరుణ్ సందేశ్) వృత్తిరీత్యా ఓ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తుంటాడు. పెద్దలు కుదిర్చిన పెళ్లిలో స్వప్న (శ్వేతా బసు ప్రసాద్)తో అతని వివాహం జరుగుతుంది. అయితే పెళ్లైన కొత్త నుంచే ఆ భార్యాభర్తల మధ్య సఖ్యత లోపిస్తుంది, తరచుగా మనస్పర్థలతో గొడవలు పడుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇద్దరూ కలిసి గుడికి వెళ్లిన సమయంలో స్వప్న సడెన్‌గా మాయమవుతుంది. తన భార్య కనిపించడం లేదంటూ బాల సుబ్రమణ్యం పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇస్తాడు. అసలు గుడిలో ఉన్న స్వప్న ఏమైంది? ఆమె ఎటో వెళ్లిపోయిందా లేక ఎవరైనా కిడ్నాప్ చేశారా? భార్యను వెతికే క్రమంలో ఈ భర్తకు ఎదురైన సవాళ్లు ఏంటి? వాళ్లిద్దరి మధ్య దూరం పెరగడానికి అసలు రీజన్ ఏంటి? అన్నదే ఈ సినిమా మెయిన్ ప్లాట్.

కథనం:థ్రిల్లర్ సినిమాలకు స్క్రీన్ ప్లే చాలా కీలకం. ఈ విషయంలో డైరెక్టర్ నాన్-లీనియర్ పద్ధతిని (ముందుకూ వెనకకూ వెళ్లే విధానం) ఫాలో అవుతూ కథను ముందుకు తీసుకెళ్లిన తీరు బాగా వర్కవుట్ అయింది. సినిమా మొదలైనప్పటి నుంచి భార్యాభర్తలు ఇద్దరి మీదా ప్రేక్షకుడికి ఒక రకమైన అనుమానం కలిగేలా సీన్స్ రాసుకోవడం సినిమాకు ప్లస్ అయ్యింది. ముఖ్యంగా కథలో వచ్చే రెండు మెయిన్ ట్విస్టులు ఆడియన్స్‌ను ఆకట్టుకుంటాయి. అయితే ఆ ట్విస్టులు ఇంకాస్త బలంగా పండాలంటే క్యారెక్టర్స్ మధ్య స్ట్రాంగ్ ఎమోషనల్ కనెక్షన్ ఉండాలి, కచ్చితంగా ఆ విషయంలో ఈ మూవీ అక్కడక్కడా స్లో అయినట్లు అనిపించినా కూడా ఆడియన్స్ పక్కకు వెళ్లకుండా ఆపగలిగే స్క్రీన్ ప్లేతోనే వచ్చింది. ఒక కీలకమైన క్యారెక్టర్ నిజాలు తెలుసుకుని సడెన్‌గా తన మనసు మార్చుకునే సీన్ చూస్తే ఆడియన్స్‌కు మోస్తరుగా కనెక్ట్ అవుతుంది. అలాగే సినిమా నిడివిని వీలైనంత తక్కువగా ఉంచాలనే తొందరలో దర్శకురాలు చాలా సీన్స్‌ను డీటెయిల్డ్‌గా చూపించకుండా పైపైన టచ్ చేస్తూ వెళ్లిపోయారు. సస్పెన్స్ రివీల్ చేసే విధానం ఇంకాస్త ఉత్కంఠభరితంగా ప్లాన్ చేసుకుని ఉంటే ఇంకాస్త బాగుండేది. ఇక క్లైమాక్స్ కూడా బాగానే డీల్ చేసారు. కోర్టు రూమ్ డ్రామాలను ఇష్టపడే ప్రేక్షకులకు మాత్రమే ఈ స్క్రీన్ ప్లే రుచిస్తుంది.

ఉదయం ఓట్స్, క్రీతి సలాడ్.. ఆకలి వేసినప్పుడు ఏం చేస్తానంటే..



భారతీయ సినీ ప్రియులు 'ఇండియన్ మైఖేల్ జాక్సన్' అని పిలుచుకునే నటుడు, కొరియోగ్రాఫర్ ప్రభుదేవా. ప్రస్తుతం ఆయన వయసు 53 సంవత్సరాలు. ఇప్పటికీ యంగ్ హీరోలకు ధీటుగా తన ఫిట్నెస్ తో ఆశ్చర్యపరుస్తుంటారు. అందుకే ఆయన ఫిట్నెస్ వెనుక రహస్యం తెలుసుకోవాలని ట్రై చేస్తుంటారు చాలా మంది. తాజాగా తన డైట్ సీక్రెట్ వెల్లడించారు. తన శరీరాన్ని తేలికగా, శక్తివంతంగా ఉంచుకోవడానికి ఆహారంలో మార్పులు చేసుకుంటానని ప్రభుదేవా చెబుతున్నారు.ఒక ఇంటర్వ్యూలో ప్రభుదేవా తన ఆహారపు అలవాట్ల గురించి ఇలా చెప్పారు: "నా ఆహారపు అలవాట్లు మారుతూ ఉంటాయి. కొంతకాలం క్రితం, నేను మూడు రోజులు డైట్ పాటించి, నాలుగో రోజు తినేవాడిని. కానీ ఇప్పుడు ఉదయం పూట ఓట్స్, జ్యూస్ తాగుతున్నాను. మధ్యాహ్న భోజనంలో మామూలుగా తినే అన్నం మానేశాను. దానికి బదులుగా, రెండు చెంచాల మాప్పిళై సాంబ బియ్యం, కుతిరవలి (సాంప్రదాయ జొన్న) తింటున్నాను" అని అన్నారు.

ఒక ఇంటర్వ్యూలో ప్రభుదేవా తన ఆహారపు అలవాట్ల గురించి ఇలా చెప్పారు: "నా ఆహారపు అలవాట్లు మారుతూ ఉంటాయి. కొంతకాలం క్రితం, నేను మూడు రోజులు డైట్ పాటించి, నాలుగో రోజు తినేవాడిని. కానీ ఇప్పుడు ఉదయం పూట ఓట్స్, జ్యూస్ తాగుతున్నాను. మధ్యాహ్న భోజనంలో

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.